క్లుప్తంగా

బాలికా సంరక్షణ చట్టాలపై అవగాహన

టెక్కలి: బాలికల సంరక్షణకు ప్రభుత్వం రూపొందించిన చట్టాలపై అవగాహన చేసుకుని సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర బాలికల రక్షణ యూనిట్ ప్రతినిధులు డి.సీతా రామారావు, అప్పలనాయుడు సూచించారు. టెక్కలి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉమెన్ ఎంపవర్‌మెంట్ ఆధ్వర్యంలో బాలికల సంరక్షణపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ టి.గోవిందమ్మ, వైస్ ప్రిన్సిపాల్ బి.సతీష్‌కుమార్, ఉమెన్ ఎంపవర్‌మెంట్ ప్రతినిధి వై.లీలాపద్మజ, సి.కవిత, సీహెచ్.దుర్గ, కమ్యూనిటీ అధికారి వై.జోగిదేవి, ఆరోగ్య కార్యకర్త ఎస్.పాపాయమ్మ పాల్గొన్నారు.

వైఎస్సార్ బీమా సాయం అందజేత

కంచిలి: మకరాంపురం పంచాయతీ జన్నిపుట్టుగకు చెందిన పొట్టి ఢిల్లేశ్వరరావు, కుంబరినౌగాం పంచాయతీ సవరబాలిగాం గ్రామానికి చెందిన సోనియా దాండియాలు అనారోగ్యంతో మృతిచెందారు. వీరి కుటుంబాలకు వైఎస్సార్ బీమా తక్షణ సాయం కింద రూ.10వేలు చొప్పున ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు ఇప్పిలి లోలాక్షి శుక్రవారం అందజేశారు. కార్యక్రమాల్లో మండల పార్టీ అధ్యక్షుడు వజ్జ మృత్యుంజయరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు గుమ్మిడి రామదాసు, ఆర్‌బీకే అధ్యక్షుడు లడ్డుకేశవపాత్రో, కుంబరినౌగాం సర్పంచ్ హరిబంధు జన్నిపాల్గొన్నారు.

సమగ్ర భూ సర్వేతో మేలు

సంతబొమ్మాళి: సమగ్ర భూ సర్వేతో రైతులకు మేలు చేకూరుతుందని మరువాడ సర్పంచ్ సూరాల ధనలక్ష్మి అన్నారు. మరువాడ రెవెన్యూ పరిధిలో వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు, భూరక్ష పథకం ద్వారా డ్రోన్ సర్వేను శుక్రవారం ఆమె ప్రారంభించారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

పలాస విద్యార్థుల ప్రతిభ

కాశీబుగ్గ: కంచిలి మండలం ఎంఎస్‌పల్లి ఏపీ మోడల్ స్కూల్లో జరిగిన బాలబాలికల ఆటల పోటీల్లో పలాస ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన కె.జయంత్, కె.గంగాధర్, ఎం.ఉమామహేష్, ఎస్.దివ్య, డి.రమ్య, వై.మాధవి, బి.సిద్ధార్థ, టి.గణేష్, టి.వెంకటేష్, మహమ్మద్ రెహన్‌ఖాన్, ఆర్.చరణ్‌కుమార్, కె.ఆనిష్, జె.ప్రవీణ్, జె.భవాని, పి.శ్రావణి, బి.నందిని, రష్మిత పండా, ఎస్.శిరీషా, పి.షర్మిళ వివిధ విభాగాల్లో ప్రతిభ కనబరిచారు. వీరితో పాటు వ్యాయామ ఉపాధ్యాయులు పి.తవిటయ్య, బి.శంకరరావు, ఆర్.శ్రీనివాసరావులను హెచ్‌ఎం డి.దాశరధి, సిబ్బంది శుక్రవారం అభినందించారు.

పారదర్శకంగా కులగణన సర్వే

ఇచ్ఛాపురం రూరల్: కులగణన సర్వే పారదర్శకంగా జరిగేందుకు అందరూ సహకరించాలని ఎంపీపీ బోర పుష్ప అన్నారు. శుక్రవారం ఎంపీడీఓ ఎం.ఈశ్వరరావు అధ్యక్షతన మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, రాజకీయ నాయకులతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పాతిర్ల రాజశేఖరరెడ్డి, పీఏసీఎస్ అధ్యక్షుడు నర్తు నరేంద్రయాదవ్, జేసీఎస్ కన్వీనర్ ఆశి పురుషోత్తమరెడ్డి, మాజీ ఎంపీపీ కారంగి మోహనరావు, మాజీ జెడ్పీటీసీ దక్కత నూకయ్యరెడ్డి, వైస్ ఎంపీపీలు దువ్వు వివేకానందరెడ్డి, దున్న గురుమూర్తి పాల్గొన్నారు.

కొనసాగుతున్న గ్రామీణ తపాలా ఉద్యోగుల సమ్మె

కాశీబుగ్గ: దేశవ్యాప్త సమ్మెలో భాగంగా కాశీబుగ్గ పోస్టాఫీసు ఆవరణలో గ్రామీణ తపాలా ఉద్యోగులు శుక్రవారం కూడా సమ్మె కొనసాగించారు. ఈ సందర్భంగా జీడీఎస్ ఉద్యోగుల సంఘ కార్యదర్శి ఎన్.నందేశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించి సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె కొనసాగుతుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో పలాస, కాశీబుగ్గ, బ్రాహ్మణతర్లా, పూండి, హరిపురం, మందస, తపాలా ఉద్యోగులు, యూనియన్ నాయకులు రాము, ప్రకాశరావు, తేనేష్, సింహాచలం, మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం: అఖిలభారత తపాల ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఇచ్ఛాపురం పోస్టాఫీస్‌లో జీడీఎస్ ఉద్యోగులు సమ్మె కొనసాగించారు.

కొండచిలువ హతం

కంచిలి : మండలంలోని కుంబరినౌగాం పంచాయతీ సవర బాలిగాం గ్రామంలోకి సమీప అటవీ ప్రాంతం నుంచి శుక్రవారం సుమారు 10 అడుగుల పొడవైన కొండచిలువ ప్రవేశించింది. భయాందోళనకు గురైన గ్రామస్తులు కొండచిలువను హతమార్చారు.

విద్యార్థినులకు అభినందనలు

మందస: కంచిలి మండలం ఎంఎస్‌పల్లిలో ఇటీవల జరిగిన పోటీల్లో వీరగున్నమ్మపురం కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయానికి చెందిన విద్యార్థినులు ప్రతిభ చూపారు. జూనియర్స్ విభాగంలో కె.మానస, ఎస్.జాస్మిని, ఎస్.తపస్విని, ఎస్.సింధు, వై.చాందిని, వై.యశోద, బి.జ్ఞానేశ్వరి, ఎన్.మనీషా, ఎస్.యశోద, సీనియర్స్ విభాగంలో ఎం.కావ్య, ఎస్.జ్యోత్స్న, డి.హరిత, ఎ.పూర్ణిమ, ఎస్.కరిష్మ, ఎస్.సంజన వివిధ పోటీల్లో ప్రథమ, ద్వితీయ బహుమతులు సాధించారు. వీరిని శుక్రవారం ప్రిన్సిపల్ రఘుపాత్రుని వాసంతి ఆధ్వర్యంలో అభినందించి సన్మానించారు. కార్యక్రమంలో పీఈటీ జి.సంతోషి, ఉపాధ్యాయినులు ఆర్.ఉమాసుందరి, ఎల్.లలితకుమారి, ఎం.ఇంద్రావతి, ఎల్.లావణ్య, ఎస్.మీనా, పి.భవాని, బి.భాగ్యలక్ష్మి, పి.పావని, జి.గుణవతి, డి.ఢిల్లేశ్వరి, బి.శాంతిప్రియ తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకంగా పథకాల అమలు

సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అర్హత గల ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు మంజూరు చేస్తున్నామని వక్తలు పేర్కొన్నారు. ఇచ్ఛాపురం, పలాస, టెక్కలి నియోజకవర్గాల్లోని సచివాలయాల పరిధిలో శుక్రవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా సంక్షేమ పథకాల బోర్డులను ఆవిష్కరించారు. అనంతరం పార్టీ జెండా ఎగురవేశారు. - సాక్షి నెట్‌వర్క్



కవిటి: లండారిపుట్టుగలో పథకాల బోర్డు ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ నర్తు రామారావు



సంతబొమ్మాళి: ఉమిలాడలో పార్టీ జెండా ఎగురవేస్తున్న సమన్వయకర్త దువ్వాడ వాణి



సోంపేట: తాళభద్రలో మాట్లాడుతున్న ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్



టెక్కలి: గూడెంలో మాట్లాడుతున్న సమన్వయకర్త దువ్వాడ వాణి, సర్పంచ్ సంతోషమ్మ, మాజీ ఎంపీపీ రాఘవరావు, జేసీఎస్ మోహన్



పలాస: రెంటికోటలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో నాయకులు



కోటబొమ్మాళి: విశ్వనాథపురంలో పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న జెడ్పీటీసీ దుబ్బ వెంకటరమణారావు



కంచిలి: మకరాంపురం సచివాలయం వద్ద జెండా ఆవిష్కరిస్తున్న వైఎస్సార్ సీపీ నేతలు

టెక్కలి చేరిన ప్రజా చైతన్య యాత్ర



ఎమ్మెల్సీ, సమన్వయకర్తలతో కావూరి జయకుమార్

టెక్కలి: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కావాలని కోరుతూ ప్రకాశం జిల్లా ఈదుముడి గ్రామానికి చెందిన జగనన్న రాష్ట్ర అభిమాన సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు కావూరి జయకుమార్ తలపెట్టిన ప్రజా చైతన్య యాత్ర శుక్రవారం టెక్కలి చేరుకుంది. ఈ సందర్భంగా టెక్కలిలో ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్, నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణిలను మర్యాదపూర్వకంగా కలిసి యాత్ర విశేషాలను వివరించారు. సెప్టెంబర్ 12న ఇడుపులపాయ వద్ద యాత్ర ప్రారంభించినట్లు చెప్పారు. 21న సీఎం జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా ఇచ్ఛాపురంలో యాత్రను ముగిస్తానని జయకుమార్ పేర్కొన్నారు.

ఉత్సాహంగా వైజ్ఞానిక ప్రదర్శనలు

ఇచ్ఛాపురం: విద్యాశాఖ ఆదేశాల మేరకు ఇచ్ఛాపురం ప్రభుత్వోన్నత పాఠశాల ఆవరణలో హెచ్‌ఎం ఎన్.విశ్వనాదం ఆధ్వర్యంలో శుక్రవారం మండలస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలు నిర్వహించారు. ఎంఈఓ కె.అప్పారావు పనులను పర్యవేక్షించారు. వ్యక్తిగత విభాగంలో కె.కృష్ణవేణి(జడ్పీహెచ్‌ఎస్ డొంకూరు), గ్రూప్ విభాగంలో జెడ్పీహెచ్‌ఎస్ కొళిగాం, ఉపాధ్యాయుల విభాగంలో ఎంజీహెచ్‌ఎస్ పాఠశాలలు జిల్లాస్థాయి పోటీలకు అర్హత సాధించాయి. ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ రవిశంకర్, అధ్యాపకులు బి.సురేష్, జనార్దనలు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు.

సోంపేట: వైజ్ఞానిక ప్రదర్శనలు విద్యార్థుల్లో ప్రతిభను వెలికి తీస్తాయని మండల విద్యాశాఖాధికారులు ఎస్.జొరాడు, జె.కృష్ణంరాజు అన్నారు. సోంపేట ఉన్నత పాఠశాల ఆవరణలో మండల స్థాయి విద్యావైజ్ఞానిక ప్రదర్శనలు నిర్వహించారు. గ్రూప్ విభాగంలో సోంపేట, వ్యక్తిగత విభాగంలో మామిడిపల్లి ఉన్నతపాఠశాల, ఇస్కలపాలెం ఉన్నత పాఠశాల విద్యార్థుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో హెచ్‌ఎం ఎల్.కామేశ్వరరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సీఎం జగన్ రైతు పక్షపాతి



సమావేశంలో మాట్లాడుతున్న సర్పంచ్ టి.ఢిల్లీరావు

వజ్రపుకొత్తూరు రూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రైతు పక్షపాతి అని పెద్దబొడ్డపాడు సర్పంచ్ తమ్మినాన ఢిల్లీరావు, మాజీ ఎంపీటీసీ టి.అప్పారావు అన్నారు. పలాసలో జరిగిన భారీ బహిరంగ సభలో బెండి గెడ్డపై రూ.7.03 కోట్ల వ్యయంతో లిఫ్ట్ ఇరిగేషన్ ఏర్పాటు చేస్తామని సీఎం ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీతాపురంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ లిఫ్ట్ ఏర్పాటుతో బెండి, సీతాపురం, పెద్దబొడ్డపాడు, కొండవూరు తదితర గ్రామాల్లో సుమారు 1200 ఎకరాలు సస్యశ్యామలం కానున్నాయని చెప్పారు. లిఫ్ట్ ఇరిగేషన్ మంజూరు చేసిన జగనన్నకు, కృషి చేసిన మంత్రి సీదిరి అప్పలరాజుకు, పార్టీ నాయకులు హనుమంతు వెంకటరావు దొరకు కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో బూత్ కన్వీనర్ యదళ్ల రాజారావు, పార్టీ నాయకులు, రైతులు హనుమంతు అప్పలస్వామి, టి.రామారావు, వాసులు, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

గణిత పోటీల్లో మందస విద్యార్థుల ప్రతిభ

మందస: సిక్కోలు గణిత ఉపాధ్యాయ వేదిక ఆధ్వర్యంలో జరుగుతున్న జిల్లాస్థాయి గణిత పోటీల్లో సొండిపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన బాడ శ్రీజ 4వ ర్యాంకు, కొత్తపలి పాఠశాలకు చెందిన పైల కీర్తన 6వ ర్యాంకు, పొత్తంగి–సిరిపురం పాఠశాలకు చెందిన కొండపల్లి దీపిక 7వ ర్యాంకు, మందసలోని శ్రీరాజాశ్రీనివాస స్మారక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన వడ్డి లాస్యప్రియ 8వ ర్యాంకు సాధించారు. వీరికి ఈ నెల 17న శ్రీకాకుళంలో జరిగే గణిత దినోత్సవ వేడుకల్లో బహుమతులు అందజేస్తారని నిర్వాహకులు తెలిపారు.

కాగా, కొత్తపల్లిలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో హెచ్‌ఎం బి.సాల్మన్‌రాజు, ఉపాధ్యాయులు ఎస్.గణేశ్వరరావు, గవ్వ భీమారావు, వమరవెల్లి మురళీ పైల కీర్తనను అభినందించారు.

జానపద కళాకారుడికి అవార్డు

ఇచ్ఛాపురం రూరల్: జానపద కళా రంగంలో విశిష్ట సేవలు అందిస్తున్న సిక్కోలు జానపద కళాకారుడు, నాట్య బ్రహ్మ అవార్డు గ్రహీత తిప్పన ధనుంజయ రెడ్డిని నంది అవార్డుతో సత్కరిస్తున్నట్లు తెలంగాణాను చెందిన కల్చరల్ మెగా ఎంటర్‌ప్రైజెస్ సంస్థ నిర్వాహకులు శుక్రవారం ప్రకటించారు. ఈనెల 17న హైదరాబాద్ బిర్లా ఆడిటోరియంలో అవార్డును అందజేస్తున్నట్లు తెలిపారు. అవార్డుకు ఎంపిక పట్ల ఎంపీపీ బోర పుష్ప, జెడ్పీటీసీ సభ్యురాలు ఉప్పాడ నారాయణమ్మ, మాజీ ఎంపీపీ కారంగి మోహనరావు, సర్పంచ్ కారంగి త్రినాథ్‌రెడ్డి, ఉద్దానం కళాకారులు అభినందనలు తెలిపారు.

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మృతికి సంతాపం

టెక్కలి: ఉపాధ్యాయ ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ మృతి పట్ల శుక్రవారం ఇచ్ఛాపురం పట్టణంలో ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు సంతాపం వ్యక్తం చేశారు. తహసీల్దారు కార్యాలయం ఆవరణంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. గ్రంథాలయ సంస్థ పెన్షనర్ల అసోషియేషన్ జిల్లా అధ్యక్షుడు టి.వైకుంఠరావు, యూటీఎఫ్ నాయకులు కె.దాలయ్య, టి.వైకుంఠరావు, పి.ధర్మారావు తదితరులు పాల్గొన్నారు.

మందస: ఎమ్మెల్సీ షేక్‌సాబ్జీ మృతి పట్ల హరిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం జి.ఉమారాజు ఆధ్వర్యంలో వక్తలు సంతాపం వ్యక్తం చేశారు. యూటీఎఫ్ కార్యదర్శి గున్న రమేష్, ఉపాధ్యాయుల లఖినాన సాంబమూర్తి, గుంట తేజేశ్వరరావు, పల్లి జగన్‌మోహన్‌రావు, దాసరి ఈశ్వరరావు, బత్తుల తిరుపతిరావు, ఇ.కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

కంచిలి: ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ అకాల మరణానికి చింతిస్తూ యూటీఎఫ్ ప్రతినిధులు కంచిలి సీఐటీయూ కార్యాలయంలో నివాళులర్పించారు. కార్యక్రమంలో యూటీఎఫ్ ప్రతినిధులు ఎస్.వెంకటరావు, సుదర్శన్ బెహరా, నల్లాన రవి, మురళీనాయిక్, టి.త్రినాథ్, పైల పురుషోత్తం, దుర్గాప్రసాద్ పాఢి, గురువినాయుడు, హరికృష్ణ, రేణుక ప్రసాద్ పాల్గొన్నారు.

కాశీబుగ్గ: ఎమ్మెల్సీ షేక్ షాబ్జీ మృతి పట్ల పలాస మండల యూటీఎఫ్ నాయకులు నివాళులు అర్పించారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు జి.మధుసూదనరావు, ప్రధాన కార్యదర్శి ఎస్వీ రమణ, కంచరాన రమేష్, బత్తిని ఓంకారం, కృష్ణారావు, కె.గోపి, కె.పాపారావు తదితరులు పాల్గొన్నారు.

సీఎం పర్యటన విజయవంతంపై కృతజ్ఞతలు



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ గిరిబాబు

కాశీబుగ్గ: పలాసలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పర్యటన విజయవంతం చేసిన ప్రజలు, నాయకులు, అధికారులకు ధన్యవాదాలు తెలుపుతున్నామని మున్సిపల్ చైర్మన్ బి.గిరిబాబు అన్నారు. మెప్మా కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు ఆధ్వర్యంలో అందరి సహకారంతో కార్యక్రమం విజయవంతమైనందుకు ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో కమిషనర్ టి.నాగేంద్ర కుమార్, మెప్మా సీఎంఎం పిన్నింటి మోహన్ రెడ్డి, సీఓ స్వప్నకుమారి తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు

పలాస: పలాసలో ఉద్దానం కిడ్నీ రోగుల కోసం చేపట్టిన వివిధ కార్యక్రమాలతో పాటు ఆసుపత్రి నిర్మించడం హర్షనీయమని మానవ హక్కుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె.వి.జగన్నాధరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పాదయాత్ర హామీ మేరకు సోంపేట థర్మల్ వ్యతిరేక ఆందోళనలో పాల్గొన్న ప్రజలపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని కోరారు.

కాశీబుగ్గ: వైద్య ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎం.టి.కృష్ణబాబుని ఏపీఎన్‌జీఓ, కాంట్రాక్టు అసోషియేషన్ నాయకులు కలిసి కృతజ్ఞతలు తెలిపారు. కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తూ తీపి కబురును తెలియజేసిన సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఏపీఎన్జీఓ అధ్యక్షుడు బోనెల గోపాల్, కాంట్రాక్ట్ అసోసియేషన్ ప్రతినిధులు బెందాళ శివప్రసాద్, టి.బాలకృష్ణ, సీహెచ్ విజయ్‌కుమార్ పాల్గొన్నారు.


పలాస/కాశీబుగ్గ: ఉద్దానం జీడి రైతాంగ సమస్యలు పరిష్కరించాలని జీడి రైతాంగ సంఘం కన్వీనరు తెప్పల అజయ్‌కుమార్, కొబ్బరి రైతుల సమస్యలపై సాతుపల్లి కాంతారావు, జీడి కార్మికుల సమస్యలపై కార్మిక సంఘం నాయకుడు అంబటి ఆనందరావు సీఎం జగన్‌కు వినతిపత్రాలు అందజేశారు.

కంచిలి: నియోజకవర్గవ్యాప్తంగా రైతులు ఎదుర్కొంటున్న సాగునీటి సమస్యల్ని సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి నివేదించామని జెడ్పీటీసీ సభ్యురాలు ఇప్పిలి లోలాక్షి, వైఎస్సార్ సీపీ నేత ఇప్పిలి కృష్ణారావు పేర్కొన్నారు.

17న పింఛన్‌దారుల మహాజన సభ

కాశీబుగ్గ: అఖిల భారత పింఛన్‌దారుల దినోత్సవం సందర్భంగా ఈ నెల 17న పలాస ప్రభుత్వ పింఛన్‌దారుల మహాజన సభ కాశీబుగ్గ కన్యకా పరమేశ్వరి ఆలయ ప్రాంగణంలో నిర్వహిస్తున్నట్లు సంఘ అధ్యక్షుడు తమ్మినాన మాధవరావు, కార్యదర్శి నెమలిపురి అప్పారావు ఒక ప్రకటనలో తెలిపారు.

దేశ సమైక్యతా సారథి వల్లభాయ్ పటేల్



ఇచ్ఛాపురం రూరల్: భారత జాతి ఐక్యతకు కృషి చేసిన సర్దార్ వల్లభాయ్‌పటేల్ దేశ సమైక్యతా సారధి అని కొళిగాం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వాసుదేవరావు అన్నారు. పటేల్ వర్ధంతి సందర్భంగా పాఠశాల విద్యార్థులు 'సర్దార్' ఒరియా అక్షరాకృతిలో కూర్చుని నివాళులు అర్పించారు. హిందీ భాషోపాధ్యాయులు నరేంద్రనాథ్ పట్నాయక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎస్సీ సంక్షేమానికి కృషి

ఇచ్ఛాపురం రూరల్: ఎస్సీల అభివృద్ధికి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని జెడ్పీటీసీ సభ్యురాలు ఉప్పాడ నారాయణమ్మ అన్నారు. శుక్రవారం కొఠారీ గ్రామంలో జెడ్పీ నిధులు రూ.5 లక్షలతో ఎస్సీ సామాజిక భవనం నిర్మాణానికి భూమి పూజ చేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ అధ్యక్షుడు నర్తు నరేంద్ర, వైస్ ఎంపీపీ దువ్వు వివేకానందరెడ్డి, సర్పంచ్ దుక్క ధనలక్ష్మీ, నర్తు వరప్రసాద్, రాంపత్ని చిట్టిబాబు, నర్తు భాను పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ కమిటీల నియామకం

టెక్కలి నియోజకవర్గం

టెక్కలి: వైఎస్సార్‌సీపీ జిల్లా అనుబంధ విభాగాల్లో టెక్కలి నియోజకవర్గానికి చెందిన పలువురిని నియమించారు. జిల్లా క్రైస్తవ మైనార్టీ సెల్ జనరల్ సెక్రటరీగా కణితి అబ్రహం, కార్యదర్శులుగా వి.సుధాకర్‌రావు, ముళ్ల నర్సింహరావు, సహాయ కార్యదర్శులుగా పి.డేవిడ్ మోహన్, కె.ఐజాక్‌కుమార్, జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలిగా చింతాడ మంజు, జనరల్ సెక్రటరీగా గురుబెల్లి శ్రీలత, కార్యదర్శులుగా పోలాకి లక్ష్మి, పూడి ఆశారాణి, సహాయ కార్యదర్శులుగా దుక్క అరుణ, అంగ లక్ష్మి, జిల్లా ముస్లిం మైనార్టీ సెల్ కమిటీ జిల్లా ఉపాధ్యక్షునిగా ఎస్.కె.రాజు, జనరల్ సెక్రటరీగా ఎస్‌కే.హుస్సేన్, కార్యదర్శులుగా ఎస్.కె.హుస్సేన్, ఎస్.కె.మదీనా, సహాయ కార్యదర్శిగా సయ్యద్ మస్తాన్, జిల్లా పంచాయతీరాజ్ విభాగం కమిటీ జనరల్ సెక్రటరీగా రౌతు జయమోహన్, కార్యదర్శులుగా సంపతిరావు ఉమాపతి, తయ్య నారాయణ, సహాయ కార్యదర్శులుగా దుంగ సిమ్మన్న, పోలాకి మోహన్‌రావు, జిల్లా ప్రచార విభాగం కమిటీలో జిల్లా ఉపాధ్యక్షునిగా అట్టాడ శ్రీను, జనరల్ సెక్రటరీగా చింతాడ బాలకృష్ణ, కార్యదర్శులుగా బుసకల శ్రీను, ఎన్ని మన్మథరావు, సహాయ కార్యదర్శులుగా తమిరె బలరాం, సుంకరి జనార్దన్, జిల్లా రైతు విభాగం కమిటీలో జనరల్ సెక్రటరీగా హనుమంతు వెంకటేశ్వరరావు, కార్యదర్శులుగా గేదేల జోగారావు, మార్పు నాగభూషణరావు, సహాయ కార్యదర్శులుగా తలగాన గణపతిరావు, సైలాడ లావన్న, ఎస్సీ సెల్ విభాగం కమిటీలో జిల్లా ఉపాధ్యక్షునిగా బోనెల ఎల్లయ్య, జనరల్ సెక్రటరీగా ఆట్ల రాహుల్‌కుమార్, కార్యదర్శులుగా బంగారు బాలరాజు, తోట లోకేశ్వర్రావు, సహాయ కార్యదర్శులుగా కూరాకుల అప్పారావు, మొయ్యి శివరావు, జిల్లా ఎస్టీ సెల్ విభాగం కమిటీలో జనరల్ సెక్రటరీగా గేదేల రవికుమార్, కార్యదర్శులుగా జన్ని పోలయ్య, పెద్దింటి రామారావు, సహాయ కార్యదర్శులుగా నడిమింటి రామ్మూర్తి, దేశాలి ప్రకాశ్, జిల్లా విద్యార్థి విభాగం కమిటీ ఉపాధ్యక్షునిగా పేడాడ వినోద్, జనరల్ సెక్రటరీగా తలసముద్రం సూర్యం, కార్యదర్శులుగా గురువెల్లి శివకుమార్, కోన సూర్యనారాయణ, సహాయ కార్యదర్శులుగా నాగళ్ల ప్రశాంత్, వాన రాము, జిల్లా వాణిజ్య విభాగం కమిటీలో జనరల్ సెక్రటరీగా జునా భాను, కార్యదర్శులుగా పొందల శ్రీనివాస్, పాట్నూరు శ్రీకాంత్, సహాయ కార్యదర్శులుగా సకలాభక్తుల శ్రీను, పోలాకి శివ , జిల్లా చేనేత విభాగం కమిటీ జనరల్ సెక్రటరీగా దూబ వేణు, కార్యదర్శులుగా గుంట్రోతు లవకుమార్, యర్ర అప్పారావు, సహాయ కార్యదర్శిగా ఆనెం పాపారావు, జిల్లా యువజన విభాగం కమిటీలో జనరల్ సెక్రటరీగా నక్కిట్ల నరేష్, కార్యదర్శులుగా ఉర్జాన సురేష్, సీపాన హర్షకుమార్, సహాయ కార్యదర్శులుగా దల్లి లోకేశ్వర్‌రెడ్డి, కంచరాన శ్రీధర్‌లను నియమించారు.

పలాస నియోజకవర్గం

కాశీబుగ్గ : వైఎస్సార్ సీపీ జిల్లా కమిటీల్లో పలాస నియోజకవర్గానికి చెందిన పలువురు నాయకులకు చోటు కల్పిస్తూ కేంద్ర కార్యాలయం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. జిల్లా క్రిస్టియన్ మైనారిటీ సెల్‌లో జనరల్ సెక్రటరీగా సాదల్‌కుమార్, కార్యదర్శులుగా మామిడి అనంతరావు, సవర సీమాన్, సంయుక్త కార్యదర్శులుగా సవర యాదవ, కల్చరల్ వింగ్ ప్రెసిడెంట్‌గా ఉప్పరపల్లి ఉదయ్‌కుమార్, జనరల్ సెక్రటరీగా జుత్తూ శంకర్, సెక్రటరీలుగా బెహరా దామోదర్, అందాల కోటి, జాయింట్ సెక్రటరీగా ఆర్జి శ్యామ్, జాయింట్ సెక్రటరీగా బుద్దా ఢిల్లీశ్వరరావు, జిల్లా మహిళ విభాగం కమిటీలో జనరల్ సెక్రటరీగా జినగ లోకేశ్వరి, సెక్రటరీగా కొర్ల శిరీషా, సెక్రటరీ రోణంకి శాంతకుమారి, జాయింట్ సెక్రటరీగా బల్ల లీలాకుమారి, జాయింట్ సెక్రటరీగా జాలు ఉషారాణి, పబ్లిక్ వింగ్ కమిటీలో జనరల్ సెక్రటరీగా బత్తిని లక్ష్మణ్, సెక్రటరీగా బమ్మిడి సంతోష్, సెక్రటరీగా ఫ్రాన్సిస్ తామరశెల్లి, జాయింట్ సెక్రటరీగా సెనాపతి ఈశ్వరరావు, జాయింట్ సెక్రటరీగా తామాడ కోదండరావు, రైతు విభాగం కమిటీ వైస్ ప్రెసిడెంట్‌గా హనుమంతు బాలకృష్ణ, జనరల్ సెక్రటరీగా పసుపురెడ్డి రాము, సెక్రటరీగా మామిడి తులసయ్య, సెక్రటరీగా సైన దేశయ్య, జాయింట్ సెక్రటరీగా ఆలి దానేష్, జాయింట్ సెక్రటరీగా సవర రాము, ఎస్‌టీ కమిటీ వైస్ ప్రెసిడెంట్‌గా సవర డొంబురు, జనరల్ సెక్రటరీగా సవర కామేష్, సెక్రటరీగా సవర లక్ష్మణ్, సెక్రటరీ సవర రాము, జాయింట్ సెక్రటరీగా సవర మోహన్, జాయింట్ సెక్రటరీగా సవర నందు, వాణిజ్య విభాగ కమిటీ ప్రెసిడెంట్‌గా బెళ్లాల శ్రీను, జనరల్ సెక్రటరిగా రాజ్‌శ్రీకాంత్ కొంచాడ, సెక్రటరీ తూముల శ్రీనివాసరావు, సెక్రటరీగా బరాటం జయప్రకాష్, జాయింట్ సెక్రటరీగా కోరాడ నాగరాజు, జాయింట్ సెక్రటరీగా జామి మోహన్‌రావు, యూత్ వింగ్ కమిటీ వైస్ ప్రెసిడెంట్‌గా మామిడి నరిసింహమూర్తి, జనరల్ సెక్రటరీగా కర్రీ గోపాల్‌కృష్ణ, సెక్రటరీగా కొల్లి రమేష్, సెక్రటరీగా సెనాపతి కిషోర్‌కుమార్, జాయింట్ సెక్రటరీగా గూన మన్మధరావు, జాయింట్ సెక్రటరీగా కోరాడ ధనరాజ్‌ను నియమించారు.

ఇచ్ఛాపురం నియోజకవర్గం

కంచిలి: వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఇచ్ఛాపురం నియోజకవర్గానికి చెందిన పలువురు నేతలను జిల్లా అనుబంధ విభాగ కమిటీల్లో నియమించారు. జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షునిగా జల్లు యుగంధర్, జనరల్ సెక్రటరీగా నీలాపు ఢిల్లీరావు, సెక్రటరీగా రాంపత్రి చిట్టిబాబు, సెక్రటరీగా బట్టి మాధవరావు, జాయింట్ సెక్రటరీలుగా డొక్కరి బలరాం, మేఘనాథ బెహరా, జిల్లా క్రిష్టియన్ మైనారిటీ సెల్ అధ్యక్షునిగా ప్రత్తి అన్వేష్, జనరల్ సెక్రటరీగా ఎం.పాల్, సెక్రటరీలుగా పి.నాగేశ్వరరావు, ఎం.శ్రీకాంత్, జాయింట్ సెక్రటరీలుగా కృష్ణారావు, ప్రసన్నకుమార్, కల్చరల్ వింగ్ జనరల్ సెక్రటరీగా పైల పాపారావు, సెక్రటరీలుగా లండ దేవదాసు, సూరాడ హేమరాజు, జాయింట్ సెక్రటరీలుగా బొర్ర జయదేవ్, తిప్పన ధనుంజయరావు, జిల్లా మహిళా విభాగం జనరల్ సెక్రటరీగా ఉలాల భారతి దివ్య, సెక్రటరీలుగా ఉప్పాడ నారాయణమ్మ, వజ్జ పుష్పలత, జాయింట్ సెక్రటరీలుగా ఆశి మందాకిని, యర్ర రజిని, జిల్లా మైనార్టీ సెల్ జనరల్ సెక్రటరీగా సయ్యద్ సుల్తానా, సెక్రటరీలుగా ఎండి పర్వేజ్, మజిద్ ఖాన్, జాయింట్ సెక్రటరీలుగా మస్తాన్ షరీఫ్, అబ్దుల్ మన్నన్, జిల్లా పంచాయతీ రాజ్ వింగ్ జనరల్ సెక్రటరీగా పాతిన శేషగిరి, సెక్రటరీలుగా మాదిన ధనుంజయ, బద్రి ప్రకాశరావు, జాయింట్ సెక్రటరీలుగా పి.రాజశేఖర్‌రెడ్డి, పూడి నేతాజీ, జిల్లా పబ్లిసిటీ వింగ్ అధ్యక్షునిగా తాడి ఆదిరెడ్డి, జనరల్ సెక్రటరీగా సుగ్గు ప్రేమ్, సెక్రటరీలుగా దున్న తిరుపతి, నీలాపు చంద్రయ్య, జాయింట్ సెక్రటరీలుగా పి.జగదీష్, సాహుకారి జానకిరావు, జిల్లా రైతు విభాగం జనరల్ సెక్రటరీగా కర్రి సత్యం, సెక్రటరీలుగా మార్పు వెంకటేష్, పాతిని వెంకటరావు, ఇరుసు యాదవ రెడ్డి, గేదెల దాలయ్య, జాయింట్ సెక్రటరీలుగా పొడుగు కామేష్, బాగ మోహనరావు, జిల్లా ఎస్సీ సెల్ జనరల్ సెక్రటరీగా ఎస్.జి.బెనర్జీ, సెక్రటరీలుగామష్టీల మన్మథరావు, మద్దిల చంద్రావతి, జాయింట సెక్రటరీలుగా బసవల శ్రీనివాసరావు, బాగ మోహనరావు, జిల్లా ఎస్టీ సెల్ జనరల్ సెక్రటరీగా హరిబంధు జన్ని, సెక్రటరీలుగా రాజేంద్ర గొమాంగో, బుయ్య రుషి, జాయింట్ సెక్రటరీలుగా లోకు సేనాపతి, పీతంబర్ సేనాపతి, జిల్లా స్టూడెంట్ వింగ్ ఉపాధ్యక్షునిగా పుల్లట పృథ్వీరాజ్, జనరల్ సెక్రటరీగా ఎన్ని అజయ్‌కుమార్, సెక్రటరీలుగా బపున కుమార్ రౌళో, మద్దిలి కాళిదాసు, జాయింట్ సెక్రటరీలుగా రహుల మహాపాత్రో, మద్దు సిసింద్రీ, జిల్లా వాణిజ్య విభాగం జనరల్ సెక్రటరీగా కోట్ని శ్రీనివాసరావు, సెక్రటరీలుగా బి.దేవరాజు, పైడిశెట్టి బాలకృష్ణ, జాయింట్ సెక్రటరీలుగా వి.నాని, ఇ.యాదవరెడ్డి, దివ్యాంగుల విభాగం ఉపాధ్యక్షునిగా బెందాళం ఢిల్లిబాబు, జనరల్ సెక్రటరీగా ఆరంగి రాఘవేంద్రస్వామి, సెక్రటరీలుగా దుంగ మేఘనాధం, నౌపడ జనార్దన, జాయింట్ సెక్రటరీలుగా మల్ల రాజశేఖరం, బుడ్డెపు ఢిల్లేషు, జిల్లా వీవర్స్ వింగ్ జనరల్ సెక్రటరీగా కొణపల సురేష్, సెక్రటరీలుగా బర్రి బాబూరావు, నిమ్మన గోపాలరావు, జాయింట్ సెక్రటరీలుగా సున్నపు యోగానంద్, బత్తుల శంకర్, జిల్లా యూత్ వింగ్ ఉపాధ్యక్షునిగా చాట్ల లోహిదాస్ రెడ్డి, జనరల్ సెక్రటరీగా వజ్జ కృష్ణారావు, సెక్రటరీలుగా గండిపల్లి చిన్నారావు, దున్న అశోక్, జాయింట్ సెక్రటరీలుగా సాలిన గాంధీ, బుడ్డ రుషి నియమితులయ్యారు.

అంబేడ్కర్ స్మృతివనానికి భూమిపూజ

నందిగాం: నందిగాంలో బజారు ఆవరణలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ స్మృతివనం నిర్మాణానికి శుక్రవారం భూమిపూజ చేశారు. జేసీఎస్ మండల ఇన్‌చార్జి జడ్యాడ జయరాం ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో నందిగాం ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో విశ్రాంత డిప్యూటీ కలెక్టర్ వరభూషణరావు, కురమాన బాలకృష్ణారావు, అక్కురాడ లోకనాథం, అంబోడి విష్ణు, కాలేబు, కంచరాన శ్రీధర్, కోనారి రామారావు పాల్గొన్నారు.

నిరాటంకంగా పౌష్టికాహార పంపిణీ

కాశీబుగ్గ : కలెక్టర్ శ్రీకేష్ బి.లాఠకర్ ఆదేశాల మేరకు అంగన్‌వాడీ కేంద్రాల్లో బాలింతలు, గర్భిణులు, చిన్నారులకు పౌష్టికాహార పంపిణీ ఎట్టి పరిస్థితిలో ఆగకూడదని పలాస–కాశీబుగ్గ మున్సిపల్ కమిషనర్ టి.నాగేంద్రకుమార్ అన్నారు. శుక్రవారం పురపాలక సంఘ సర్వసభ్య సమావేశ మందిరంలో 16 సచివాలయాల సిబ్బందితో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. అంగన్‌వాడీలు సమ్మెలో ఉన్న నేపథ్యంలో సచివాలయాల ఆధ్వర్యంలో సేవలు అందించేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. సమావేశంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ గంగమ్మ, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.